మౌలిక వసతులు కల్పిస్తాం: 'మర్రి'

నేరేడ్‌మెట్ డివిజన్ చిన్న కందిగూడలో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, ఆగస్టు 10: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నేరేడ్‌మెట్ డివిజన్ చిన్న కందిగూడలో రూ.35లక్షలతో డ్రైనేజీ నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ శిథిలావస్థకు చేరడంతో మురుగు నీరు రోడ్లపై పారుతుందన్నారు. అధికారులతో సర్వే చేయించి నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి పంపించామని అన్నారు. కొత్తగా డ్రైనేజీ నిర్మాణపనులకు రూ.35లక్షలు మంజూరు కాగా నిర్మాణపనులను ప్రారంభించామన్నారు. నిర్మాణపనుల్లో నాణ్యతను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ మల్లికార్జున్, కార్పొరేటర్ మీనాఉపేందర్ రెడ్డి, నాయకులు కరంచంద్, అంజయ్య, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాసరావు, రమేష్, రాజు, సుధీర్, అల్బర్ట్, మల్లేష్, నవనీత, రుబినా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

విద్యార్థులను అభినందిస్తున్న సెంట్రల్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ నరేష్

ఉప్పల్, ఆగస్టు 10: విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలని సెంట్రల్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు టి.నరేష్ అన్నారు. నాచారంలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో ఇన్వెస్టర్ సెర్మని వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు ఎన్నికలు నిర్వహించి, గెలిచిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా హాజరైన నరేష్ బ్యాడ్జీలనుఅందజేశారు. విద్యార్థిదశ నుంచే నాయకత్వంపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ శివకుమార్ తెలిపారు. గొప్ప నాయకులను తీర్చిదిద్దేలా పాఠశాలలు ఉపయోగపడాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కల్పన, నాచారం ప్రధానోపాధ్యాయులు డి.సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు పురస్కారాలు

మల్లాపూర్, ఆగస్టు 10 : శ్రీ లక్ష్మీ ప్రసన్న చారిటబుల్ ట్రస్ట్ ఎస్ఎల్‌పీ, ఎస్ జేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో కళాకార్, సేవారత్న పురస్కారాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కాప్రా సర్కిల్ పరిధిలోని పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్షుడు జి. కురుమన్న ఆధ్వర్యంలో 25 మంది పారిశుధ్య కార్మికులకు రాష్ట్ర వ్యవస్థాపక చైర్మన్ శ్రీధర్‌గుప్త, లక్ష్మీప్రసన్న, వెంకట్‌గౌడ్, ఏపూరి సోమన్న చేతుల మీదుగా పురస్కారాలను అందజేశారు.

ఘనంగా అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

కలషాభిషేకంలో పాల్గొన్న కౌన్సిలర్లు లావణ్యశ్రీనివాస్ దంపతులు

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 10: నాగారం సత్యనారాయణ కాలనీలో కొలువైయున్న శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి, శ్రీ షిర్డీ సాయి, శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ పోచమ్మ ఆలయ 16వ వార్షికోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ అభయాంజనేయస్వామికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య, శాశ్వత ఆలయ చైర్మన్ శ్రీనివాస్, అధ్యక్షులు హరగోపాల్, ప్రధాన కార్యదర్శి నిరంజన్‌బాబు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కీసర, ఆగస్టు 10: కీసరకు చెందిన సైదులు రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతిచెందాడు. శనివారం సైదులు కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నేత నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ కలిసి వారిని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

ఎమ్మెల్యే 'మర్రి'కి ధన్యవాదాలు

టూర్‌కు వెళుతున్న శీల ఫోం కంపెనీ కార్మికులు

మేడ్చల్, ఆగస్టు 10: కార్మికులను సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న శీలఫోం కంపెనీకి కార్మికులంత రుణపడి ఉంటారని బీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ అన్నారు.కార్మికుల శ్రమను గుర్తించి కార్మికులను రామోజీఫిలిం సిటీ టూర్ తీసుకెళ్లడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. శీల ఫోం కంపెనీ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. దీనికి సహకరించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ శీల ఫోరం ఎంప్లాయీస్ నేతలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కీసర, ఆగస్టు 10: లారీ, బైక్‌ను ఢీకొట్టడంతో మహిళ మృతిచెందిన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రికి చెందిన ఆనంద్‌కుమార్ అతని భార్య కవిత (28)ఇద్దరు పిల్లలతో కలిసి బైక్‌పై కుషాయిగూడలో షాపింగ్‌కు వెళ్లారు. అనంతరం తిరిగి ఇంటికి వెళ్తుండగా కీసర పోలీసుస్టేషన్ సమీపంలోకి రాగానే వెనుక నుంచి వచ్చిన లారీ ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో బైక్‌పై మీద ఉన్న కవిత తలకు తీవ్ర గాయాలయ్యాయి.ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని తీవ్ర గాయాలకు గురైన కవితను గాంధీ దవాఖానకు తరలించి చికిత్స చేస్తుండగా కవిత మృతిచెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

చిలుకానగర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల

ఉప్పల్, ఆగస్టు 10: నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని మర్రిచెట్టు నుంచి శివాలయం, బ్రహ్మంగారి గుడి నుంచి మల్లికార్జున్‌నగర్ వరకు రూ.54 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శనివారం చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటు అందిస్తున్నామని, ఆ మేరకు నిధులు తీసుకువస్తున్నట్లు చెప్పారు. కాలనీల్లో సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజల కోసం పనిచేయడానికి నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. సమస్యలను తనదృష్టికి తీసుకువస్తే, అధికారులతో కలిసి పరిష్కరిస్తామన్నారు.అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, వీబీ.నరసింహ, కొండల్‌రెడ్డి, జగన్, నరేష్, శ్రీనివాస్, మాస శేఖర్, నర్సింగ్ రావు, కిషన్, మహమూద్, శ్రీనివాస్, రమేష్, మహేందర్, యాదయ్య, పోచయ్య, బాలు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

థీమ్ పార్కు పనులు పరిశీలన

మల్లాపూర్: డివిజన్ పరిధిలో థీమ్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. పార్కులో అసంపూర్తిగా ఉన్న ఇంజినీరింగ్ పనులకు మరిన్ని నిధులు కేటాయించాలని కార్పొరేటర్ ఎమ్మెల్యేను కోరగా వెంటనే ఎమ్మెల్యే ఈస్ట్‌జోన్ జోనల్ కమిషనర్‌తో నిధులు మంజూరు అయ్యే విషయమై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు వాసుగౌడ్, ప్రవీణ్, ప్రభాకర్‌రెడ్డి, పద్మారెడ్డి, దయాకర్‌రెడ్డి, మారుతీరావు, ముత్యాలు, సంతోష్‌యాదవ్, నర్సింగ్‌రావు, పరమేష్‌రెడ్డి శ్రీనివాస్, రఘు, రమేష్, వెంకటచారి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన

విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే

రామంతాపూర్: డివిజన్‌లోని సత్యనగర్‌లో శనివారం జరిగిన దత్తాత్రేయ, ఓంకారేశ్వర,గణపతి,నాగదేవత, సాయిబాబావిగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగ్వేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు ఎంతో కష్టపడి మూర్తుల ప్రతిష్ఠ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూరంశంకర్,జహీంగీర్,పవన్, మహేందర్,శ్రీనివాస్,జాన్, ఆనంద్,టోని,ఆలయ కమిటీ సభ్యులు జయలక్ష్మి,విశ్వానందం, నర్సింహ, చందు,బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

భోగారం గ్రామానికి చెందిన చరణ్‌కు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్‌కలెక్టరేట్/శామీర్‌పేట్/కీసర, ఆగస్టు 10: పేదలకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మండల పరిధి భోగారం గ్రామానికి చెందిన చరణ్‌కు, శామీర్‌పేట్ మండలం అలియాబాద్‌కు చెందిన రాములుకు రూ. 45 వేలు,నాగారం మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన శివకుమార్‌కు రూ. 38500ల సీఎం సహాయ నిధి చెక్కులను వారికి ఎమ్మెల్యే మల్లారెడ్డి శనివారం అందజేశారు.కార్యక్రమంలో భోగారం గ్రామ నాయకులు, మాజీ ఎంపీటీసీఅశోక్, ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శ

రామంతాపూర్, ఆగస్టు 10 : కాలు కు గాయమై బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్‌ను ఆయన నివాసంలో శనివారం రాత్రి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకిస్తున్న న్యూరో సర్జన్ శ్రీరామచంద్రదామరాజు, నర్సింహారెడ్డి

రామంతాపూర్,ఆగస్టు 10: రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. 1నుంచి 10 తరగతులకు చెందిన 1050 మంది విద్యార్థులు రూపొందించిన అనేక రకాలు ఎగ్జిబిట్స్‌ను పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులుతిలకించారు. తెలుగు సంస్కృతి, హస్తకళలు,రసాయన శాస్త్రం విభాగం వారు ప్రకృతికి సిద్ధంగా ఉన్న నీటిని వడగట్టే విధానం, జీవశాస్త్ర విభాగం,జన్యు సంబంధ సమాచారం, డ్రోన్ యంత్ర ప్రదర్శన, వివిధ రాష్ట్రాల సంస్కృతి తదితర అంశాలను విద్యార్థులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన పాఠశాల పూర్వ విద్యార్థి సుప్రసిద్ధన్యూరో సర్జన్ డాక్టర్ శ్రీరామచంద్ర దామరాజు ప్రదర్శనను ప్రారంభించి ఎగ్జిబిట్స్‌ను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా వెలికివస్తాయన్నారు. విద్యార్థులు ఎంతో కష్ట పడి ఎగ్జిబిట్స్‌ను తయారుచేయడం అభినదనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సల్లారం నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సును మరింత పెంచేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపప్రాచార్యులు కిరణ్‌పంజ్వాని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ పథంలో 25వ వర్ధంతి
మీరు ఏ లోకంలో ఉన్నా...
మీ ప్రతి అడుగు మాకు ఆదర్శం !
మీ ప్రతి విజయం మీకు స్ఫూర్తిదాయకం !!
నీతికి, నిజాయితీకి నిస్వార్థకతకు,
పరోపకారానికి మారుపేరైన
స్వర్గీయ చామకూర మల్లారెడ్డి గారు
మా నుండి భౌతికంగా దూరమై,
అప్పుడే 26 వసంతాలు గడిచినాయి.
అయినా నీవు లేవు... నీ జ్ఞాపకాలు ఉన్నాయి.
అవి మమ్మల్ని ఎప్పుడూ వెంటాడుతుంటాయి...
కర్తవ్య నిర్వహణకు సన్నద్ధం చేస్తున్నాయి.
ఎన్నటికీ మరణంలేని నీ స్మృతులతో....
ఇట్లు : మీ కుమారులు
సి.హెచ్.మల్లారెడ్డి, సి.హెచ్.నరసింహారెడ్డి, సి.హెచ్.గోపాల్‌రెడ్డి BE
Ex. Minister for LET & WCD
Govt. of Telangana
మరియు కుటుంబ సభ్యులు
92587 27209 / 92487 27210
స్వర్గీయ చామకూర మల్లారెడ్డి
మరణం : 11-08-1998
CMR GROUP OF INSTITUTIONS Hyderabad.
MALLA REDDY UNIVERSITY Hyderabad.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

రూ.1లక్షా,50వేలు నష్టం

ఘట్‌కేసర్,ఆగస్టు10: మేత కోసం అడవికి వెళ్లిన పాడిగేదెకు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్టేషన్ పరిధిలోని మాదరం గ్రామంలో శనివారం సాయంత్రం జరిగింది. ఘట్‌కేసర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జి.వెంకటేశ్ తన పాడి గేదెలను మేత కోసం అడవి ప్రాంతంలోకి తీసుకెళ్లాడు.ఆ ప్రాంతంలో కిందకు వేళాడుతున్న విద్యుత్ వైరు తగిలి పాడిగేదె అక్కడికక్కడే మృతి చెందిం ది.మృతి చెందిన పాడిగేదె రూ.1 లక్షా, 50వేలు విలువ చేస్తుందని పోలీసులు నిర్ధారించారు.పాడిగేదె మృతి విషయాన్ని తెలుసుకున్న పోలీసులు విద్యుత్ ఏఈ సతీష్ కుమార్,పశువైద్య అధికారి పద్మినికి సమాచారం అందించి కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఉద్యమకారులకు న్యాయం చేయాలి

అల్వాల్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉప్పల్, ఆగస్టు 10 : తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు న్యాయం చేసేవిధంగా చూడాలని ఉద్యమకారులు నెర్ధం భాస్కర్‌గౌడ్, డా.చీమ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్‌రోడ్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఉద్యమకారుల సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న తెలంగాణ ఆత్మీయ సమ్మేళనం హరిహర కళాభవన్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

మల్కాజిగిరి: తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని టీజేఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు మారం లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి చైతన్య యాత్రకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దొమ్మటి కిరణ్‌కుమార్, కోఆర్డినేటర్ రాంబాబు, ఉప్పల్ అధ్యక్షుడు తాడూరి గగన్‌కుమార్, శ్రీనివాస్, జానకిరెడ్డి, శ్యామల, ఇంద్రకుమార్, 1969కో ఆర్డినేటర్ ముతా కొండస్వామి, దయానంద్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

శామీర్‌పేట్, ఆగస్టు 10: దేవరయంజాల్ విద్యుత్ సబ్‌స్టేషన్ 11కేవి డీఎంసీ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్‌పేట్ విద్యుత్ ఏఈ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. శామీర్‌పేట్ సెక్షన్ పరిధిలోని దేవరయంజాల్ 11కేవి ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించుట కారణంగా ఆదివారం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సబ్ స్టేషన్ నుంచి అర్కలగూడ వరకు గల గోదాములకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అర్కలగూడ నుంచి డీఎంసీవై జంక్షన్ వరకు గల గోదాములకు, వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని శామీర్‌పేట్ విద్యుత్ ఏఈ కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన జనుంపల్లి

ఉప్పల్, ఆగస్టు 10: అమెరికా పర్యటనలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

'మంద'కు డాక్టరేట్ ప్రదానం

బోడుప్పల్, ఆగస్టు10: బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డికి పుదుచ్చేరి ఇంటర్నేషనల్ పీస్ యునివర్సిటీ డాక్టరేట్ పట్టాతో సత్కరించింది.ప్రజాసేవ, రాజకీయంగా రాణిస్తుందన్నందుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు సంజీవరెడ్డి వెల్లడించారు. ఇందుకు ఇంటర్నేషనల్ పీస్ యునివర్సిటీ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

నటి లావణ్య త్రిపాఠి సందడి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి శనివారం సందడి చేసింది. వివేకానందనగర్ డివిజన్‌లోని జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన నారాయణీ సిల్క్ షోరూమ్‌ను నిర్వాహకులతో కలిసి లావణ్య త్రిపాఠి ప్రారంభించారు. అనంతరం అభిమానులతో సెల్ఫీలు దిగి సందడి చేశారు. సంప్రదాయ వస్త్ర ధారణతో మన సంస్కృతి మరింత ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

– మియాపూర్, ఆగస్టు 10

సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నీ షురూ

హైదరాబాద్, ఆట ప్రతినిధి: గచ్చిబౌలి సాయ్ గోపీచంద్ అకాడమీ వేదికగా శనివారం 10వ రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నీ మొదలైంది. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు చాముండేశ్వరీనాథ్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు .కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ వంశీధర్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు బంగారు బాబు, ప్రశాంత్‌చంద్ర, పీసీఎస్ రావు, పాపయ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన నిజాంపేట్ డిప్యూటీ మేయర్

దుండిగల్, ఆగస్టు 10: నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తన పుట్టిన రోజు సందర్భంగా శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఆయన నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ధనరాజ్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంపై చర్చించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, యువకులు పాల్గొన్నారు.అంతకుముందు నిజాంపేట్‌లోని డిప్యూటీ మేయర్ నివాసంలో, అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన జన్మదిన వేడుకల్లో మేయర్ కొలన్‌నీలాగోపాల్‌రెడ్డి దంపతులు, నర్సింహారెడ్డి సహా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ధన్‌రాజ్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపం, కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు.

శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

కొండాపూర్, ఆగస్టు 10 : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురి కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కళాకారులు కూచిపూడి, భరతనాట్యం, మోహినీయాట్టం నృత్యాలతో అలరించారు. అర్చన గుత్తి తన శిష్య బృందంతో కలిసి బ్రహ్మాంజలి, అదివో అల్లదిగో, శివ పంచాక్షరీ కృష్ణ జనన శబ్దం, గోవర్ధన గిరి ధరి, ధనశ్రీ తిల్లాన, స్వాగతం కృష్ణ అంశాలను కూచిపూడి నృత్యరీతులలో ప్రదర్శించి ఆకట్టుకోగా, ధనీషా ధనపాల్ మోహినీయాట్టం, ఆషిక షణ్ముగం భరతనాట్య నృత్యరీతులతో ఆకట్టుకున్నారు. ప్రముఖ నాట్య గురువు నిర్మల ప్రభాకర్, వీఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్‌రెడ్డి హాజరై కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

హిందువులపై దాడులను నిరసిస్తూ ర్యాలీ

నిరసన ర్యాలీలో పాల్గొన్న హిందూ సంఘాల ప్రతినిధులు

బాలానగర్, ఆగస్టు 10 : బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు చేయడం దేవాలయాలను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ బాలానగర్‌లో శనివారం పలు హిందూ సంఘాలు ర్యాలీ నిర్వహించారు. భారతీయ నమో మోదీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీకి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ హాజరయ్యారు. ఫిరోజ్‌గూడ నుంచి బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా వరకు హిందువులు ప్లెక్సీలు పట్టుకొని బంగ్లాదేశ్ దుశ్చర్యకు నిరసనగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువులను కాపాడాలని ఎద్ద ఎత్తున నినాదాలు చేశారు. బంగ్లాదేశ్ దుశ్చర్యలను ప్రపంచ దేశాలు ఖండించి తగిన గుణ పాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హిందు వాహిని నేత శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నారు.